

## తిరోగమన దిశగా
# బీజేపీ

- ప్రజా చైతన్యంతోనే మార్పు
- జూన్ నాలుగున బహిరంగ సభకు భారీ జన సమీకరణ
- సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కూనంనేని

3వ పేజీలో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 16, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను
## సీతాకోక చిలుకలా
# మార్చుకున్నాం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, మే 15-కెరటం న్యూస్:**

గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను గత తొమ్మిదేళ్లలో సీతాకోక చిలుకలా మార్చుకున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన అనేక పనులు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సైకిల్ పై ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మంత్రి సోమవారం పర్యటించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర



మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ ఆధికారుల తో కలిసి సైకిల్పై పర్యటించారు. నగర వీధుల్లో తిరుగుతూ పారిశుధ్యం, విద్యుత్ స్తంభాలు, రోడ్డుకు అడ్డుగా ఉన్న హ్యాండ్ బోర్లు, డివైడర్లు, సెంట్రల్ డివైడర్లలో ఉన్న మొక్కలు, మురుగు కాల్వలు పరిశీలించి అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు మీదగా నూతన బస్ స్టాండ్ కు చేరుకుని టాయిలెట్స్ ను పరిశీలించారు. దుకాణదారులతో మాట్లాడి వస్తువుల ధరలు అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రయాణికులను కలిసి వారి ప్రయాణ వివరాలు, అక్కడ ఉన్న మిగతా 2లో..



## సీఎం కప్- 2023 క్రీడా పోటీలు
# ప్రారంభం

**ఖమ్మం, మే 15-కెరటం న్యూస్ :**

సీఎం కప్- 2023 పోటీల్లో భాగంగా మునిసిపల్ పరిధిలో నిర్వహించనున్న క్రీడా పోటీలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖో-ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీ బాల్, ఫుట్ బాల్ క్రీడలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం కలిగి, ఫిజికల్ ఫిట్నెస్ చేకూరుతుందన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిబిరాల్లో 6 వేల పైచిలుకు పిల్లలు నమోదు చేసుకున్నారని, అందులో 50 శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవారేనని, అందరూ క్రీడా పోటీల్లో పాల్గొనాలని, ప్రతిభను చాటాలని అన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, మిగతా 2లో..

## అర్జీదారుల సమస్యలకు త్వరగా
# పరిష్కారం చూపాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- జిల్లా స్థాయి అధికారులకు ఆదేశం
- గ్రీవెన్స్ డేలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరణ

2లో






## గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను

# సీతాకోక చిలుకలా మార్చుకున్నాం

(మొదటి పేజీ తరువాయి..)



సేవలు, సౌకర్యంపై ఆరా తీశారు. 50వ డివిజన్ మామిళ్లగూడెం పెద్ద మార్కెట్ లోకి వెళ్ళి అక్కడ రైతులు, కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. ప్రతి రోజు అధిక మొత్తంలో కూరగాయల వ్యర్థాలు ఆలస్యంగా తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా చెత్త తొలగింపు పనులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పి.వి. నర్సింహా రావు పార్క్‌ను పరిశీలించారు. టాయిలెట్స్, గ్రీనేరీ, ఓ పెన్ జిమ్ లను పరిశీలించారు. పార్క్ లో కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో ముచ్చటించరు. బర్హాన్ పురం, బస్ డిపో మయూరి సెంటర్, త్రీ టౌన్ జూబ్లీపుర ప్రాంతాల్లో పర్యటించారు. 46వ డివిజన్ లో మరమ్మత్తులు జరుగుతున్న మయూరి సెంటర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఆయా పనుల వివరాలను ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణభారతి కళ్యాణ మండపం, తహసిల్దార్ కార్యాలయం, ట్రంక్ రోడ్, కాల్వ ఓడ్డు, మోతి నగర్ లో మురుగు కాల్వను పరిశీలించారు. ఎప్పటికప్పుడు మురుగును తొలగించాలని సూచించారు. 35వ డివిజన్ బురద రాఘవాపురం ఎస్సీ కాలనీలో పర్యటించి స్థానిక గృహాల వారితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్రధాన పైప్ లైన్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. సైడ్ కాల్వలు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉందని, రోడ్డు శిథిలావస్థలో ఉందని చెప్పగా తక్షణమే ఆయా పనులకు అంచనాలు వేయించి సైడ్ కాల్వలు, రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తపోతన స్ట్రీట్, డాబాల బజార్, గుట్టల బజార్ లో పర్యటించారు. ప్రజలకు శుద్ధి చేసిన త్రాగు నీటి అందించేందుకు, త్రాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం కోసం 32వ డివిజన్ గుట్టల బజార్ లో మిషన్ భగీరథ పథకం ద్వారా పబ్లిక్ హెల్త్ అధ్వర్యంలో నిర్మించిన 2300 కెఎల్ సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించారు. గుట్టల బజార్, జహీర్ పుర, రాజేంద్ర నగర్, శ్రీనివాస్ నగర్ బ్రిడ్జి మీదగా చర్చ్ కాంపౌండ్, బోనకల్ క్రాస్ రోడ్, చెరువు బజార్, మాణిక్య నగర్, అబ్దుల్ కలాం నగర్ మీదగా మమత రోడ్ వరకు పర్యటించారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారు నివేదించిన సమస్యలను, చేపట్టాల్సిన పనులు, గత పట్టణ ప్రగతిలో చేపట్టిన పనుల గూర్చి స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు సైకిల్ పై పర్యటిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సుమారు రెండు గంటల పాటు పట్టణ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, మురుగు కాలువలు, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలలో ప్రజలకు సరైన రీతిలో మౌళిక వసతులు అందుతున్నాయని, అందుకు ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నామని వివరించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తున్నామన్నారు. ముఖ్యంగా నగరంలో త్రాగునీటి సమస్యను పూర్తిగా అధిగమించామని స్పష్టం చేశారు. నేడు చెత్త సేకరణ అద్భుతంగా జరుగుతుందని, గతంతో పోల్చితే నేడు రోడ్ల మీద చెత్త లేకుండా ట్రాక్టర్ లు, మిని వ్యాన్ ల ద్వారా నిర్విరామంగా చెత్త సేకరణ జరుగుతుందన్నారు. మురుగు సమస్యను సైతం పూర్తిగా తొలగించాలనే ఉద్దేశంతోనే డివిజన్ కు రూ. 40 లక్షలు కేవలం డ్రైన్స్ నిర్మాణం కోసమే కేటాయించామని అన్నారు. ప్రస్తుతం నిర్మించిన గోళ్ళపాడు ఛానల్ అండర్ గ్రౌండ్ 13 కి. మి. ఎలా చేశామో, త్వరలో 23 కిలో మీటర్ల మేర అండర్ డ్రైనేజ్ నిర్మాణ చేయాలని తలచామని, ఆయా పనులకు పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అతి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి సైకిల్‌పై క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నామని మంత్రి తెలిపారు. స్వయంగా పరిశీలించడం ద్వారా ఇప్పటి వరకు చాలా సమస్యలు పరిష్కరించామని చెప్పారు. ప్రజాసమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పర్యటించడమే ఈ పర్యటన ఉద్దేశమని, ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణాలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్- 2023 క్రీడా పోటీలు

# ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఉ. 6 నుండి 9 గంటల వరకు, సా. 5 నుండి 7 గంటల వరకు పోటీలు నిర్వహించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటుతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సీఎం కప్–2023 ని మునిసిపల్, మండల స్థాయిల్లో సోమవారం నుండి ప్రారంభించినట్లు 5 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల, మునిసిపల్ స్థాయిల్లో ప్రతిభ కనపరచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని, జిల్లా స్థాయిలో 11 విభాగాల్లో పోటీలు వుంటాయని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారని, రాష్ట్ర స్థాయిలో 18 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. 15 నుండి 36 సంవత్సరాల మధ్య ఉన్నవారు ఎడి పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఈ పోటీలను సద్వినియోగం తమ ప్రతిభను చాటాలన్నారు. జాతీయ, అంతర్జాతీయంగా ఎదుగుటకు ఈ పోటీలు మంచి వేదిక అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీదారుల సమస్యలకు త్వరగా

# పరిష్కారం చూపాలి



**ఖమ్మం, మే 15–కెరటం న్యూస్**

అర్జీదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే" లో కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైతు సంఘం వైరా మండల కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, టి.నాగేశ్వరావులు వైరా మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా చేయడం జరిగిందని, అకాల వర్షాల తాకిడికి పండిరచిన పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి తమను ఆదుకోవాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. తల్లాడ మండలం తల్లాడ గ్రామ పంచాయితీ పరిధి మల్లారం రోడ్, 3 వ వార్డు నివాసులు బాలబారతి రోడ్, కొత్తగూడెం వెళ్ళు మార్గంలో చాపల దుకాణం, చికెన్ షాపుల వ్యర్థాలను వేయడం వల్లన, దుర్వాసన, రైస్ మిల్లు నుండి డస్ట్ వెలువడడం వల్ల అనారోగ్యానికి గురికావడం జరుగుతున్నదని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చగరలని, చెత్తకుండీలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సీతారాంపురం గ్రామనికి చెందిన గుంటి నాగేశ్వరరావు తనకు తాళ్ళచెర్వు రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 230/అ2/1లో 2 ఎకరాల 29 కుంటల వ్యవసాయ భూమి వారసత్వంగా వచ్చిన భూమిని వేరొకరి పేరున ఎక్కించడం జరిగిదని తన భూమిని తనకు ఎక్కించగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా తిరుమలాయపాలెం తహశీల్దారను ఆదేశించారు. ఖమ్మం నగరం పంపింగ్‌వెల్‌రోడ్‌కు చెందిన సోపాల ధనలక్ష్మీ తన కూతురు సోపాల జననికి తలలో గడ్డ ఉండడం వల్ల కాళ్ళు చచ్చుబడి, కంటిచూపు కూడా లేక మంచానికే పరిమితం అవ్వడం జరిగినదని, ఆర్థిక స్తోమత లేదని, తన కూతురు పేరున డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు. రఘునాథపాలెం మండలంకు చెందిన పద్మశాలి, గౌడ కమ్యూనిటీలకు సర్వేనెం. 17/పి నందు 59 కుంటల భూమిని కేటాయించడం జరిగినదని, అట్టి భూమి ప్రక్కన ఉన్న చిన్న (శివ) ప్రభుత్వం కేటాయించిన భూమి తనదని అక్రమించడం జరిగినదని, అట్టి భూమిని తిరిగి మాకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఖమ్మం నగరంకు చెందిన కె.రమ్యశ్రీ తాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అకౌంటెంట్ కమ్ డి. ఈ.ఓ జాబ్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని దానిలో భాగంగా 75 శాతం ఓ.సి ఉమెన్ కోటా క్రింద మెరిట్‌లో ఉండడం జరిగినదని, తనకంటే తక్కువ శాతం ఉన్న వ్యక్తిని సెలక్ట్ చేయడం జరిగినదని విచారణ చేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సూచించారు. గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మదుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరోగమన దిశగా బిజెపి

### ప్రజా చైతన్యంతోనే మార్పు

### జూన్ నాలుగున బహిరంగ సభకు భారీ జన సమీకరణ సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కూనంనేని




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారతదేశ వ్యాప్తంగా బిజెపి తిరోగమనం ప్రారంభమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు, రాజకీయాలను, మతాన్ని కలిపి లబ్ధి పొందాలని చూసిన బిజెపికి కర్నాటక ప్రజలు తగు గుణపాఠం చెప్పారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ బిజెపి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు దిగజారుడు విధానాలను అవలంభిస్తుందని ప్రజలు దీనిని గమనిస్తున్నార న్నారు. ఆర్థికంగా దేశాన్ని దివాళా తీయించిన బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల మధ్య విభజన తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కర్నాటకలో అమిత్, మోడీల ఎత్తుగడలు కానీ, పారాయణాలు కానీ పని చేయలేదని రానున్న కాలంలో దేశ వ్యాప్తంగా బిజెపికి ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఆయన తెలిపారు. ప్రజాచైతన్యంతోనే మార్పు ప్రారంభమవుతుందన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో బిజెపికో హఠావో దేశికో బదావో అనే నినాదంతో గ్రామ గ్రామాన సిపిఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రకు విశేష స్పందన లభించిందన్నారు. లక్షలాది మందికి పార్టీ సందేశాన్ని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత విస్తృతంగా ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాన్ని, ప్రస్తుత రాజకీయాలను ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర సమితి నిర్ణయించిందన్నారు. జూన్ నాలుగున కొత్తగూడెంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. సిపిఐ బలాన్ని ప్రతిభింబింపజేసే రీతిలో బహిరంగ సభను నిర్వహించనున్నామన్నారు. ఈ బహిరంగ సభ జయప్రదానికి గ్రామ స్థాయి నుంచి సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తామని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ నాయకులు కె. నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్ పాషా, గోరేటి వెంకన్న తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా, గోవిందరావు, ఎపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మృతదేహాలకు అన్నం సేవా పౌండేషన్ ద్వారా అంత్యక్రియలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

డోర్నకల్ రైల్వే పోలీస్ పరిధిలోని మానుకోట జిల్లా కేంద్రంలో ఇటీవల గుర్తుతెలియని యువతి యువకుడు రైలు పట్టాల వద్ద తలలు చిద్రమై గుర్తుపట్టలేనంత విధంగా ఉన్న మృతదేహాలు మరియు మానుకోట జిల్లా కేంద్రంలో మోడల్ స్కూల్ దగ్గర మరియొక మగ వ్యక్తి మృతదేహం లభించగా రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల శవగారానికి తరలించి భద్రపరిచినారు ఈ మూడు మృతదేహాల కొరకు ఎవరూ రానందున రైల్వే పోలీస్ వారు పోస్టుమార్టం చేయించి అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ ని కోరగా రైల్వే పోలీసులు, వైద్యశాల సిబ్బంది సమక్షంలో అన్నం ఫౌండేషన్ మూడు అనాథ మృతదేహాలను స్వాధీనం చేసుకొని ఈ కుళ్ళి పోయిన మృతదేహాలకు తెల్ల వస్త్రము చుట్టి పూలతో గౌరవించి ఖమ్మం నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు ఫౌండేషన్ సిబ్బంది మార్చురీ సిబ్బంది పాల్గొన్నారు



## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మార్కెట్ లో దర లేక రైతు దిగాలు

కల్లూరు, కెరటం న్యూస్

ఇటివల అకాల వర్షాలు కారణంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఎకరానికి పురుగు మందులు ఇతరత్రా ఖర్చులు నిమిత్తం 50 వేల ఖర్చు తో పెట్టుబడి పెడితే మార్కెట్ లో దర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కల్లూరు మండలం ముచ్చవరం గ్రామానికి చెందిన రైతు ముదిగొండ రామారావు , ముదిగొండ నరసింహారావు,ద దూల రాము 15 ఎకరాల మామిడి తోట కౌలుకు తీసుకుని ఎకరానికి 40 వేలు పురుగుమందులు ఖర్చు నిమిత్తం ఖర్చు చేసి చివరికి మార్కెట్లో ధర లేక వాటిని అమ్మలేక రోడ్డు మీద పారబోసే పరిస్థితి వచ్చిందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొన్నారు రైతు మార్కెట్లో ధర లేక అప్పుల పాలు అయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బడేసాహెబ్ కుటుంబానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శ



చింతకాని, కెరటం న్యూస్

ఖమ్మంలోగల దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షేక్ బడేసాహెబ్ గారి నివాసం నకు విచ్చేసి వారి తల్లి హుస్సేన్ బి గారు మరణించారు కాబట్టి బడేసాహెబ్ గారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ బడే సాబ్ కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ, 14వ డివిజన్ కార్పొరేటర్ కురాకుల వల్లరాజు, ఖమ్మం %దీ=హా% పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ %=జీజ% కృష్ణ,9వ డివిజన్ కార్పొరేటర్ నాగుల మీరా, దూదేకుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ సుభాని, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్దవలి, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు,షేక్ మౌలాలి రమణగుట్ట, షేక్ సుల్తాన్, షేక్ సైదులు, 14వడివిజన్ %దీ=హా% అధ్యక్షులు షేక్ జానిమియా, షేక్ వలి తదితరులు హాజరయ్యారు.

## ఏడుగురు ఏఎస్సై, 9మంది హెడ్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్



ఖమ్మం క్రైం, కెరటం న్యూస్

ఇటీవల బదిలీపై వివిద జిల్లాల నుండి ఖమ్మం జిల్లాకు వచ్చిన వారితో పాటు పదోన్నతి పొంది పోస్టింగ్ కోసం వేచి ఉన్న ఏడుగురు ఏఎస్సై, తొమ్మిది మంది హెడ్ కానిస్టేబుళ్లకు వివిధ పోలీస్ స్టేషన్లలోని ఖాళీలను భర్తీ చేసేందుకు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ కౌన్సిలింగ్ సోమ వారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియారిటీ ప్రకారం ఒక్కొక్కరి నేరుగా మాట్లాడుతూ కౌన్సిలింగ్ నిర్వహించి కోరుకున్న చోట పోస్టింగ్ అవకాశం కల్పిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ సూపరిండెంట్ జానకీరామ్ పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో తాపీ వర్కర్స్ కూలి రేట్ల పెరుగుదల



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం నగర అర్బన్ మరియు రూరల్ మండలాలలో 6-5-2023 నుండి తాపీ వర్కర్స్ కూలీ రేట్లు పెంచమని సమ్మె చేస్తున్నారు . పది రోజులుగా అన్ని నిర్మాణాలు ఆగిపోయినాయి . నగరంలో ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి కూలీ రేట్లు పెంచుకునే ఆనవాయితీ గత 50 సంవత్సరాలుగా వస్తున్నది . దానిని అనుసరించి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన ఖమ్మం నగరం చుట్టుపక్కల ఉన్నటువంటి నగరాలలో కూలీ రేట్లు అధికంగా ఉండటం వీటన్నిటినీ బేరీజ్ వేసుకొని నగరంలోని తాపీ మేస్త్రీల జేఏసీ ఐదు సంఘాలు సోమవారం సమావేశమై తాపీ వర్కర్స్ కూలీరేట్లని సుతారికి 950 రూపాయలుగా మొగ కూలీకి 670 రూపాయలుగా ఆడకూలికి 650 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది . ఈ రేట్లు నేటి నుండి రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని కావున నగరంలోని భవన నిర్మాణ యజమానులు అందరూ సహకరించగలరని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది . ఈ సమావేశంలో సిఐటియు నుండి ముదాం శ్రీనివాసరావు , దోనోజు లక్ష్మయ్య , అమర బోయిన లింగయ్య , మేడికొండ నాగేశ్వరరావు , గూడ రాంబ్రహ్మం గౌడ్ , పోతం సీతారాములు , పోతం విశ్వనాథం , బెల్లంకొండ లింగయ్య , దోమల నాగరాజు, ఎర్ర మల్లికార్జున్ , ఎస్కే షఫీ , సారంగి రమణ , ఏఐటియుసినుండి గాదె లక్ష్మీనారాయణ , సాధు ఇజ్జగిరి , ఇండిపెండెంట్ యూనియన్ నుండి కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ , అని శెట్టి శంకయ్య, గుడిపాటి ముత్యాలు, తొట్ట ఎల్లయ్య, నాగటి గోపి, సుంకర వెంకట నారాయణ , శ్రీశైలం , షేక్ దస్తగిరి , గుడిపాటి నాగేశ్వరరావు , బొల్లం యాకయ్య , ఐ ఎఫ్ టి యు నుండి పేరబోయిన వెంకన్న , గోసు పుల్లయ్య మరియొక ఐఎఫ్టియు సంఘం నుండి బోడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో గిరిజన హక్కులకు భంగం

**అటవీ నియమాల చట్టాన్ని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోండి**

**ఖమ్మం జిల్లా గిరిజన ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి**

**జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు ఆనంత్ నాయక్ వివరించి వినతిపత్రం అందించిన గిరిజన సంఘం నేతలు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం పర్యటన విచ్చేసిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు ఆనంత్ నాయక్ ఖమ్మం ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో గిరిజన సంఘాలు ఎన్జీవోలతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిజనులు ఎదుర్కొంటున్న



సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యతిరేక చట్టాల గురించి వివరించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషన్ దృష్టికి అనేక సమస్యలను భూక్యా వీరభద్రం వివరించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ నియమాల చట్టం పేరుతో ఉన్న చట్టాలను తూట్లు పొడిచే విధంగా కుట్ర చేస్తుందని పోడు భూములకు కేంద్ర ప్రభుత్వం చొరవతో అందరికీ హక్కు పత్రాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రైవేట్ రంగంలో గిరిజనకు రిజర్వేషన్ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని సిఫారసు చేయాలని కోరారు. ఐటీడీఏ ద్వారా పెండింగ్లో ఉన్న రోడ్లు కొనిజర్ల మండలం మేకల కుంట నుండి జంపాలనగర్ గద్దల గూడెం నుంచి విక్రమ్ నగర్ తారు రోడ్డు ఆరు సంవత్సరాల క్రితం మంజూరై ఇప్పటికీ పనులు ప్రారంభం చేయలేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు, ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కొరకు ఐటిడిఏ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఏజెన్సీ గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా గిరిజన హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు జిల్లా వ్యాప్తంగా 20 సమస్యలను రాతపూర్వకంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు దీనిపై కమిషన్ సభ్యులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంఘం నేత భూక్య వీరభద్రం లేవనెత్తిన సమస్యలను రేపు జరిగే జిల్లా అధికారుల రివ్యూ సమావేశంలో అన్ని శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతికి నివేదిక అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు తేజావత్ కృష్ణ కాంత్ ,ధరావత్ నంద్యా నాయక్, ధరావత్ మాన్ సింగ్ నాయక్, బానోతు శ్రీనివాసరావు, భూక్యా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల బాలికల హాస్టల్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**రూ.7.35 కోట్లతో అన్ని హంగులతో వసతి గృహం ఏర్పాటు**

**విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

వనం నాగయ్య, కెరటం న్యూస్

వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యాబోధన, మౌలిక సదుపాయాల కల్పన, పరిశోధన, విస్తరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదాని రాష్ట్ర రావణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధ వ్యవసాయ కళాశాలలో రూ.7.35 కోట్లతో రెండు అంతస్తులతో అన్ని వసతులు సౌకర్యాలతో 55 గదులతో నూతనంగా నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారితో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీ లో వారు మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యను ఎంపిక చేసుకున్న విద్యార్థులను మంత్రి అభినందించారు. వ్యవసాయ రంగాన్ని విద్యాగా ఎంచుకోవడం దేశ ప్రగతిలో భాగస్వాములం కావడమే అని, మనం చేస్తున్న సేవ దేశానికి చేస్తున్న సేవ లాంటిది అని, దేశాన్ని కాపాడే సైనికుడికి కూడా అన్నం పెట్టే విద్యను మనం చేస్తున్నమని అన్నారు. తాను కూడా ఎం ఎస్సీ



అగ్రికల్చరల్ లో గోల్డ్ మెడలిస్ట్ సాధించిన విషయం గుర్తు చేశారు. వ్యవసాయం పై ఎంతో మక్కువతో ఈ రంగాన్ని ఎంచుకున్నానని, వ్యవసాయ పట్టభద్రుడనైన నేను నేడు ఈ కళాశాలకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్నారు. మంత్రి హెూదాలో వ్యవసాయ కళాశాలలో ఇంత మంచి కార్యక్రమం నా చేతుల మీదగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 30ఏళ్ల క్రితం అగ్రికల్చరల్ కోర్స్ ను ఎంపిక చేసుకున్నపుడు నా స్నేహితులు కొందరు వొద్దు అన్న సందర్భాలు ఉన్నాయని, నాకు ఉన్న ఇష్టం మక్కువతో వ్యవసాయం పీజీ పూర్తి చేయడం గర్వంగా అనిపించిందన్నారు. వ్యవసాయంలో విస్తరణ జరగాలని అప్పుడే అనేక కల్పనలు చేయడం జరిగిందని, అది బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా ముఖ్యమంత్రి కేసీఅర్ సాకారం చేసి చూపించారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని కేసీఅర్ విస్తరించారని రైతులకు అనేక సదుపాయాలు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు, అందిస్తూ రైతు బంధు, రైతు భీమా సదుపాయాలు కల్పించి వ్యవసాయాన్ని కన్న బిడ్డ లా చూసుకుంటున్నారని వివరించారు. కోట్లు రూపాయలను వ్యవసాయ విస్తరణ అధికారుల చేతుల మెడగ రైతులకు అందిస్తున్నారని, వృవసాయ విద్యార్థులుగా అంతకంటే ఏం కావాలని, ఇది మనకు గర్వకారణం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసిన విషయం గుర్తు చేశారు. వ్యవసాయ విద్యార్థుల సౌకర్యార్థం.. సుమారు రూ. 7.35 కోట్లతో అత్యాధునిక హంగులతో వసతి గృహం నిర్మించడం జరిగిందన్నారు. వ్యవసాయ విద్యను ఇష్టంతో పూర్తి చేసి మంచి వ్యవసాయ అధికారులుగా మారి రైతులకు తమ అమూల్యమైన సలహాలు సుచనలు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చెందేలా చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డీ ఎస్ ఏ జల్ల శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ హుస్సేన్, ప్రొఫెసర్ గోపాల కృష్ణ మూర్తి, విద్యుత్ ఎస్ ఈ రమేష్, ఎస్టేట్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పిల్లి అఖిల్‌కు సత్కారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సైలింగ్ పోటీలలో జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన పిల్లి అఖిల్ ను శని వారం సాయంత్రం ఖమ్మం జడ్పీ క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజ్ బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ వైరా మండలం కొష్టాల గ్రామంలో జన్మించిన అఖిల్ క్రీడారంగంలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అనేక క్రీడా పోటీలలో విజయాలు అందుకోవడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం చిలకబత్తిని కనకయ్య జంగం లక్ష్మణరావు మోటపోతుల బాబురావు జమ్మి జైపాల్ పాముల



దానయ్య వేముల దిద్దుబాబు రామాల నాగభూషణం మద్దెల జయరాజు నిమ్మ తోట రవి సాయిబాబు కృష్ణ కామా ప్రభాకర్ దాసరి శ్రీనివాస్ గుంటి మోహన్ రావు తుమ్మల ప్రవీణ్ కొప్పుల రామారావు ముత్తమాల రమేష్ పాగ యోనా పెరుమాళ్ళపల్లి వినయ్ లింగాల ప్రవీణ్ లింగాల కళ్యాణ్ క్రాంతి కుమార్ జాగట్టి మధు తదితరులు పాల్గొని అఖిల్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిల్ తల్లిదండ్రులు పిల్లి శరత్ బాబు ప్రమీల అఖిల్ బాబాయ్ పిల్లి జాన్ రాజు తదితరులు పాల్గొన్నారు



# సుడా నిధులు రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. నాలుగు డివిజన్లలో సుడా నిధులు మొత్తం రూ. 80 లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ ను వారు ప్రారంభించారు. నగరంలోని 43వ డివిజన్ %చీూ% వద్ద రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలో రూ.20 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. 12వ డివిజన్ రాధాకృష్ణ నగర్ నందు రూ. 20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించారు. 13వ డివిజన్ శ్రీ నగర్ కాలనీ నందు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ డీఈఈలు రంగారావు, స్వరూప రాణి, నవ్య జ్యోతి, విద్యుత్ ఏడీఈ రమేష్, కార్పొరేటర్ లు %దీ+% క్లైమెంట్, జాన్ భీ, కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మినాగేశ్వరరావు, కూరకుల వలరాజ్, నాయకులు కృష్ణ, పగడాల నాగరాజు, దెవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాం ప్రసాద్, గుగులోత్ మోహన్, సురేష్, తాజుద్దీన్, బర్రి వినయ్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలి : పి డి ఎస్ యు



ఖమ్మం ఎద్యుకేషన్, కెరటం న్యూస్

గిరిజన ఆదివాసి వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఒక యూనివర్సిటీని అలాగే భద్రాది కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీ ఎఅ యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఒక ప్రధాన విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం జిల్లాలో విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాలకులు చర్యలు చేపట్టకపోవడం సోషనీయమైనదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మైనింగ్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రంలో ఇంజనీరింగ్ డిప్లమా పాలిటెక్నికల్ వంటి టెక్నికల్ విద్యార్థులకు వేలాదిమందికి అవకాశం కల్పించే విధంగా తక్షణమే ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ పదేళ్ల కాలంలో విద్యారంగాన్ని అన్ని రకాలుగా నిర్లక్ష్యం చేశారని నిధులు నియామకాలు చేపట్టడంలో విఫలం చెందారు ఆంధ్ర పాలకుల కంటే అద్వానంగా విద్య వ్యవస్థను నాశనం చేశారని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించింది ఈ సమావేశంలో పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం ప్రధాన కార్యదర్శి విజయ కన్నా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం రాష్ట్ర కోశాధికారి ఎం వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు వి రియాజ్ పి నాగరాజు పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో హరిత విప్లవం సాదిద్దాం

**మేధావులు, కవులు, కళాకారులు, యువత, మహిళలు, రిటైర్డ్ ఇంజనీర్లు తో సీఎల్పీ నేత జన సభ**

**వారు చెప్పిన సమస్యలు ఓపికగా విన్న భట్టి విక్రమార్క**

**వడ గడ్డును సైతం లెక్క చేయకుండా జరిగిన సభ**



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉదయం 11 గంటలనుంచి ఇంతసేపు ఓపిగ్గా ఉన్న ప్రజలకు, పాత్రికేయులకు నా వందనాలు. ఈ నాటి సభ అత్యంత చారిత్రాత్మకం. లక్ష్మీదేవి పల్లి రిజర్వార్ రావాలని.. వస్తే షాద్ నగర్ నియోజకవర్గంలోని మండలాలకు, రంగారెడ్డి జిల్లాలోని మండలాలకు, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలరు తాగు, సాగు నీరు సౌకర్యం ఏర్పడుతు ంది. ఈ రిజర్వాయర్ వల్ల బీడు భూములు సస్యశ్యామలమై.. జీవితాలు మారిపోతాయని రైతులు, ప్రజలు ఆకాంక్షగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల కోరికను నిజం చేసేందుకు ప్రజలు, నాయకలు, ప్రజాసంఘాలు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేశాయి. ప్రజాసంఘాలన్నీ కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం మంత్రులను, ముఖ్యమంత్రులను కలిశారు. దీనిని శాంక్షన్ చేసేందుకు గద్దరన్నతో కలిసి ప్రయత్నం చేశారు. దురదృష్టం ఏమో కానీ నీళ్ల కోసం తెచ్చుకున్న తెలంగాణలో దశాబ్దకాలం అవుతున్నా.. నీళ్లు పారడం లేదు. నిధులున్నాయి.. నదుల్లో నీళు న్నాయి.. అయినా రిజర్వాయర్ కట్టడం లేదు. రిజర్వాయర్ కట్టడానికి ఇబ్బందిగా ఉన్నది ముఖ్యమంత్రికి ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన లేకపోవడమే.రాష్ట్రాన్ని పాలించే పెద్ద మనిషికి ప్రజలు బాగుండాలని ఏ మాత్రం లేదు. అందుకు నిదర్శనం ఈ రిజర్వాయర్ నిర్మించకపోడమే.

కాంగ్రెస్ ప్రభుత్వాలు, పాలకులు మాత్రమే ప్రజల కోరికలను, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పాలించారు. అందుల్లో జూరాల, కోయిల్ సాగర్, శ్రీశైలం, నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు వచ్చాయి. బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయి.

డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆదిలాబద్ లోనూ, కరీంనగర్ జిల్లాలోనూ.. లేదా మరో చోట ఎక్కడా భూములు లేవు. తెలంగాణ బీడు భూములకు నీళు పారించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది.నేను ప్రయాణించిన బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, జనగామ, వరంగల్, వర్ధన్నపేట, హుజూరాబాద్, జనగామ, స్టేషన్ ఘన్ పూర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్ , చేవెళ్ల, షాద్ నగర్, పరిగి నియోజకవర్గాల్లో తిరిగాను. వెళ్లిన ప్రతిచోటా.. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు అందరూ ఒక్కటే మాట చెప్పారు.. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టి ఉంటే.. తెలంగాణ వచ్చిన తొలి మూడేళ్లలోనే నీళ్లు పారేవి. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ చంపేశాడు.

నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన శ్రీరాంసాగర్, మడ్ మానేరు, కాకతీయ కాలువ, శ్రీపాద ఎల్లంపల్లి ద్వారా మాత్రమే నీళ్లు అందుతున్నాయి. గోదావరి నదిపై అత్యంత ఎత్తులో 152 మీటర్ల ఎత్తుతో ప్రాణహిత నదిమీద ప్రాజెక్టు కట్టుకునే అవకాశం ఉన్నా.. 100 మీటర్ల కిందకు ప్రాజెక్టు కట్టి.. మనకు గోదావరి నీళ్లు రాకుండా చేశాడు. కృష్ణానదిపై కూడా కేసీఆర్ చేసింది ఇదే. ఎత్తయిన ప్రదేశంలో ఉండే జూరాల నుంచి నీళ్లు గ్రావిటీ ద్వారా తీసుకునే అవకాశం ఉన్నా.. శ్రీశైలం నుంచి కిందనుంచి పైకి లిఫ్ట్ చేసేలా పాలమూరు ప్రాజెక్టును డిజైన్ చేయడం అత్యంత దుర్మార్గం.

గాదావరి, కృష్ణాలోనే నీళ్లు రాకుండా కేసీఆర్ చేసిన కుట్ర వల్లే తెలంగాణ నీటి కోసం ఇబ్బందులు పడుతోంది.ఆంధ్రాపాలకుల వల్ల మనకు నీళ్లు రావడం లేదని తెలంగాణ తెచ్చుకున్నాం. రాష్ట్రం వచ్చి పదేళ్లవుతున్నా.. కొత్త ప్రాజెక్టులు కట్టుకోలేక పోయాం. నదుల్లో నీళ్లున్నాయి.. రాష్ట్రంలో నిధల న్నాయి... కానీ తెలంగాణ భూముల్లో మాత్రం నీరు పారడం లేదు. ఇప్పుడు నీళ్లకు అడ్డుపడింది.. అక్షరాలా కే చంద్రశేఖర్ రావే.కృష్ణానదినుంచి ఈ తొమ్మదేళ్లలో కేసీఆర్ కొత్తగా ఒక్క ఎకరానికి కూడా సాగునీళ్లు ఇవ్వలేదు. కల్తకుర్తి, కోయిల్ సాగర్, నెట్టుంపాడు, భీమా ప్రాజెక్టును కాంగ్రెస్ కట్టి.. పొలాలను కాలువల ద్వారా నీళ్లు అందించింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3 నుంచి 4 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీళ్లు అందించేలా కాంగ్రెస్ డిజైన్ చేసింది. పాలమూరు - రంగారెడ్డి విషయంలో ఇన్నేళ్లనుంచి ఏమైనా గాడిదలు కాస్తున్నావా? అదనపు ఆయకట్టుకు నీళ్లు అందితేనే బీడు భూములు సస్యశ్యామలంగా మారతాయి. నేను లక్ష్మీదేవి పల్లి నుంచి స్పష్టంగా అడుగుతు న్నా.. ఈ రిజర్వాయర్ పూర్తి చేయకపోతు ఓట్లు అగడనని చెప్పావు. నీకు సిగ్గుంటే.. ఆ మీట మీదే నిలబడాలి. నువ్వుకానీ, నీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవ్వరూ ఇక్కడకు వచ్చి ఓట్లు అడగవద్దు. మాటలు చెప్పేనాయకులను ప్రజలను నమ్మే రోజులు పోయాయి. మరోసారి మీలాంటి వారిని నమ్మి బతుకులను ఆగం చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, శ్రీశైలం మేమే కట్టాము.. ఇప్పుడు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మేమే కడతాము. బీడు భూములకు నీళ్లిస్తాం. భూమి కోసం పోరాటం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం టెన్నెన్సీ యాక్ట్ తెచ్చి భూమిమీద హక్కులు కల్పించాం. అదీ సరిపోదంటే ఆర్ఓఆర్ చట్టం తెచ్చాం. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నక్సలైట్లను చర్చలకు పిలిచి... వారితో చర్చించి భూ పంపిణీపై కోనేరు రంగా రావుకమిటీ వేసి.. 104 అంశాల్లో 94 అంశాలను అసెంబ్లీలో పెట్టి చట్టం చేశాం. భూ సంస్కరణలు తీసుకువచ్చి భూమి పంపిణీ చేశాం. చరిత్రలో తొలిసారి ఒక పోరాటం జరిగి.. రాష్ట్రం ఏర్పడి చివరకు ఏమీ కాకుండా పోయింది ఒక్క తెలంగా ణలో మాత్రమే. భూ పంపిణీ లేదు.. నీళ్లు లేవు.. నిధుల లేవు.. నియామకాలు అంతకన్నా లేవు.. ఆఖరుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను కూడా గుంజుకునే దౌర్భాగ్య పరిస్థితు లు తలెత్తాయి. నినాదాలను కాంగ్రెస్ ప్రభు త్వాలు హక్కులుగా మారిస్తే.. కేసీఆర్ ప్రభుత్వం అందుకు పూర్తి వ్యతిరేకంగా పనిచేస్తో ంది. దీనిని అర్థం చేస ుకున్న ప్రజలు 2023లో బీఆర్ఎస్ ప్రభు త్వానికి ఓటు అనే ఆయుధంతో పొడవబోతున్నారు.

కర్నాటకలో మొదలై కాంగ్రెస్ సునామీ మరికొద్ది నెలల్లో తెలంగాణను తాకబోతోంది. ఇక్కడనుంచి చత్తీస్ గడ్ కు, అక్కడనుంచి రాజస్తాన్, ఢిల్లీని తాకుతుంది. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలను తీసుకువస్తాం.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందకు రూ. 5లక్షలు ఇస్తాం.

ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తాం. పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా.. 9 రకాల వస్తువులను అందిస్తాం. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ ఇస్తాం. ఆరోగ్య శ్రీ కార్డును ఇవ్వడమే కాకుండా.. దానిని రూ. 5 లక్షల వరకూ పెంచుతాం. అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తాం.

ప్రతి ఏడాది జాబ్ కేలండర్ ద్వారా నియామకాలు చేపడతాం. నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఇస్తాం. రంగారెడ్డి జిల్లా డీసీసీ చల్లా నరసింహారెడ్డి, రాజు, వికారాబాద్ డీసీసీ టీ రామ్మోహన్ రెడ్డి, గద్దర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుశివసేనా రెడ్డి, ఓయూ జేఏసీ నాయకుడు విజయ్ కుమార్, రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మినారాయణ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రీజుభూషణ్ ని అరెస్టు చేయాలి : ఐఎఫ్ టీయూ

ఖమ్మం, కెరటం న్యూస్

మహిళా రెజ్లర్ల పై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరపండని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో ఇఫ్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్ లోని రాపర్తి నగర్ దగ్గర ఆలిండియా రెజ్లర్ల ఫౌండేషన్ అధ్యక్షులు మరియు బిజెపి ఎంపీ అయినటువంటి బ్రీజ్ భూషణ్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్ టీయూ) జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ మాట్లాడుతూ బేటి పడావో బేటి బచావో అనే నినాదం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేపదే చెబుతూ వస్తున్నారాని కానీ ఆచరణలో మాత్రం శూన్యం తమ ప్రభుత్వంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీ మరియు ఆల్ ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉంటూ అంతర్జాతీయ క్రీడావేదికలైన ఒలంపిక్స్ కామన్వెల్త్ ఏసియన్ గేమ్స్ తదితర




పోటీలలో గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ పథకాలను సాధించి దేశ గౌరవాన్ని నిలబెడుతు దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన మహిళా మల్లయోధులు (రెజ్లర్ల) ఇప్పుడు వాళ్లు ఫుట్పాతుల మీద ధర్నాలు చేసే విదంగా మన ప్రభుత్వాలు నెట్టి వేయబడ్డాయన్నారు. వెంటనే ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్ష పదవి నుంచి తొలగించి బీజేపీ పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండలు. జనరెడ్డి. మోహన్ రావు. బోడ నాగేశ్వరావు. మల్లేష్. మహేష్. ఉపేందర్. తదితరులు పాల్గన్నారు.




## ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ 600లు ఇవ్వాలి : ఏఐపికెఎంఎస్ ధర్నా

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి, రూ.600/ రోజు కూలీ ఇవ్వాలనీ, యితర సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శివలింగం, బందెల వెంకయ్య డిమాండ్ చేశారు.మే 15న సోమవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ పి కె ఎం ఎస్ ఆధ్వర్యంలో మం డు టెండలో సైతం లెక్క చేయకుండా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు .ధర్నా అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కుడిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఎండాకాలంలో మండే ఎండలకు కూలీలు వడదెబ్బలకు మృతి చెందటం వలన కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎండల నుండి ప్రజలను కాపాడటానికి తగిన చర్యలు చేపట్టాలని,అర్హులైన వారందరికీ పనులు కల్పం చాలనీ, 200 రోజులు పనిదినాలు కల్పించి, రూ. 600 వేతనం యివ్వాలనీ పని ప్రాంతంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా, టెంట్ (నీ డ) ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ అందరికీ యివ్వాలనీ, కొలతలు లేకుండా చట్ట ప్రకారం, వేతనాలు వారం, వారం ఇవ్వాలనీ, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ పనులు లేక దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, అందరికీ పనులు కల్పించి, వలసలు నివారించాలని, దరఖాస్తు చేసుకున్న 15రోజులలో పని కల్పించని ఎడల నిరుద్యోగభృతి యివ్వాలి ఆయన కోరారు.చట్టప్రకారం వారికి జీవిత భీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లించాలని,నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేయాలని, పనులు చేయుటకు పనిముట్లు పార , గడ్డ పార ప్రభుత్వమె సమకూర్చాలనీ ఆయన డిమాండ్ చేశారు. వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని , పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే, మరణించినట్లయియతే కనీసం రూ.10 లక్షలు ఎక్స్రేషియాయివ్వాలని పనులు జరుగుతున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే, అనుకోకుండా ప్రమాదానికి గురైనా ప్రభుత్వం వైద్య సౌకర్యం కల్పించాలనీ, కోలుకునే వరకు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్నివారు కోరారు. ఈ కార్యక్రమంలోకంకణాల అర్జున్ రావు, బి లాజరు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, వీర్ల వెంకట అప్పారావు, రెంటాల యాదగిరి, కేలోతుపాపారావు, కూరాకుల నరసయ్య, గోగుల సోములు, మారుతి మల్లయ్య, అవిరేని వెంకన్న,చిర్రా బిక్షం, గంట శ్రీను,బి జాషువా, గాదె నరసింహారావు,పగిడికత్తుల సుజాత, శ్రావని,సింధు,అఖిల అరుణ జ్యోతి,భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరావు, ఇఫ్ట్ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు, ప్రసంగించారు.

## కల్లూరు లో సీఎం కప్ 2023 మండల స్థాయి ఆటల పోటీలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, కెరటం న్యూస్



కల్లూరు మినీ స్టేడియం ఏర్పాటుచేసిన సీఎం కప్ 2023 కల్లూరు మండల స్థాయి (15 సం,, ల నుండి 36 సం,, ల మధ్య వయస్కలకు) ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. మొదటిగా కబడ్డీ క్రీడా కారులను పరిచయం చేసుకొని తిలకించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల తో పాటు క్రీడా రంగాన్ని కూడా బలోపేతం చేసే విధంగా క్రీడలను, క్రీడా కారులను ప్రోత్సహిస్తూ. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. కల్లూరు లో మూడున్నర కోట్ల రూపాయల వ్యయం తో ఇంత మంచి మినీ స్టేడియం నిర్మించడం సంతోషం అని తెలియజేశారు.